# వాస్తవం

ఆదివారం 23.08.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## గీత దాటితే వేటే..

**కూతురి వ్యాఖ్యల్ని సురేఖ ఖండించాల్సింది**

**చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలనూ చూశాం**

**మేఘారెడ్డి వివరణ తీసుకుంటాం**

**రాజగోపాల్‌రెడ్డి విషయంలో నిబంధనల ప్రకారం వెళతాం**

మల్లు రవి




7లో..

# రేవంత్ బలం అంతేనా?



## ఉన్న మాట అంటే ఉలుకెందుకు?

## కొండా సుష్మిత ప్రశ్నించడంలో తప్పేంటి?



## సురేఖపై వేటు వేస్తే.. రేవంత్‌పైనా వేయాల్సిందే

కె.ఆర్ ఉన్నమాట

- సమస్యకు బీజం వేసింది ముఖ్యమంత్రే

**విశ్రాంతి దశలో ఉన్నవ్యక్తికి మళ్ళీ ఎమ్మెల్యే టికెటా?**

అధిష్టానం అనుమతి లేకుండా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటిస్తారా?

కొండాపైన బహిరంగ విమర్శలు చేయడం క్రమశిక్షణ ఉల్లంఘన కిందకి రాదా?

వచ్చిన ఆరోపణలపై విచారణ చేయకుండా పార్టీ నుంచి గెంటివేయడం ఏ సామాజిక న్యాయం

మెజార్టీ నేతలు,కార్యకర్తల అభిప్రాయమే కొండా సుష్మిత నోటినుంచి

మేం చెప్పలేనిది సుష్మిత చెప్పిందంటూ ఆనందం

మంత్రిని తిట్టడానికి ఎమ్మెల్యేల ప్రెస్ మీట్లా?

ఆరోపణలు చేసినవారందరిని గెంటివేస్తే మిగిలేదెవరు?

కేసీఆర్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా

సహచర మంత్రులపైనే అవివేక రాజకీయమా?

కొండా మంత్రి పదవి ఊడగొడితే కాంగ్రెస్‌కే నష్టం

బీసీ మహిళా మంత్రికి అన్యాయం అంటూ జనంలోకి వెళితే..

రేవంత్  సీఎం అయ్యాక కాంగ్రెస్ జెండా మోసినోళ్ళకు చేసిన న్యాయం ఏంటి?

వేం నరేందర్ రెడ్డి పార్టీకి చేసిన సేవ ఏంటి?ఆయనకు రాజ్యసభ సభ్యత్వం ఎందుకు?

ఆయనకన్నా మేధావులు,నిజాయితీపరులు లేరా?

అనేక తప్పిదాలు..అవే కుర్చీ కాపాడుకునే ఎత్తుగడలు

8లో..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపైన మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నాయి.కాంగ్రెస్‌లో సభ్యత్వంలేని ఓ మహిళ చేసిన ఆరోపణలతో ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఉక్కిరిబిక్కిరి అవడం విస్తుగొలుపుతోంది.కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు,ఆరోపణలను రేవంత్ స్థానంలో మరెవరున్నా తేలిగ్గా తీసుకునేవారు కాదు.కానీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొండా సుష్మిత ఆరోపణలపై తీవ్ర ఆందోళన చెందుతున్నారనే ప్రచారం జరుగుతోంది.రేవంత్ సీఎం అయ్యాక ఇంతలా ఆందోళన చెందిన సందర్భం లేదనే చెప్పవచ్చు.కొండా సుష్మిత ఆరోపణలకు కౌంటర్ ఇవ్వాల్సిందిగా  సీఎంకు అత్యంత ఆప్తుడు,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు నేరుగా ఫోన్‌చేసినా అనుకున్నంతగా సంఖ్యలో ఎమ్మెల్యేలు స్పందించలేదనే ప్రచారం జరుగుతోంది.శుక్రవారం ఓ 17 మంది ఎమ్మెల్యేలు.. శనివారం మరో 5 నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు కొండా సురేఖ మీద విమర్శలు చేశారు.అంటే రేవంత్ రెడ్డికి ఉన్న ఎమ్మెల్యేల బలం ఓ 20 నుంచి 25 మంది మాత్రమే అనే ప్రచారం జరుగుతోంది.

## ఆ ఎమ్మెల్యేల వెనుక అదృశ్యవ్యక్తి

**వారితో మాట్లాడిస్తున్నది అతనే**

**వారెవరో గుర్తించి కఠినచర్యలు తీసుకోండి**

**సమాధానం చెప్పినప్పటికీ**

**నా కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నరు**

**క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో వివరణ**

**హైదరాబాద్, ఆగస్టు 22 :** ఢీ అంటే ఢీ అంటున్నారు మంత్రి కొండా సురేఖ. ప్రెస్‌మీట్ పెట్టి తనను విమర్శించిన ఎమ్మెల్యేలపై ఆమె ఘాటుగా స్పందించారు. ఆ ఎమ్మెల్యేల వెనుక 'అదృశ్యశక్తి' ఉన్నదని ఆరోపించారు. ఆ అదృశ్యశక్తి ఎవరో గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవైపు క్రమశిక్షణ కమిటీ విచారణ కొనసాగుతుండగానే, మరోవైపు ఎమ్మెల్యేలు ఇలా వ్యాఖ్యలు చేయడం ఆందోళనకరమైన అంశమని పేర్కొన్నారు. ఈ మేరకు పరోక్షంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యంగా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవికి శనివారం ఆమె మరో లేఖ రాశారు. 'టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి నా వివరణ సమర్పించినప్పటికీ, నన్ను, నా కుటుం బ సభ్యులను లక్ష్యంగా చేసుకొని పలువురు ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, మహిళా నేతలతో బహిరంగంగా అవమానకర రీతిలో మాట్లాడిస్తున్న వారి వెనుక అదృశ్యశక్తి ఉన్నది. ఆ అదృశ్యవ్యక్తులె వరో గుర్తించి, వారిపై పార్టీ క్రమశిక్షణా నియామ వళి ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి' అంటూ లేఖలో పేర్కొన్నారు.



మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మితాపటేల్ రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో రాజకీయ దుమారం చెలరేగింది. దీనిపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీ సులు జారీ చేసింది. ఈ నోటీసులకు ఇప్పటికే ఆమె జవాబు ఇచ్చారు. తన కూతురు మాట్లాడిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సమం జసం కాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 16 మంది ఎమ్మెల్యే లు, ఇద్దరు ఎమ్మెల్సీలు సీఎల్పీలో మంత్రి కొండా సురేఖకు వ్యతిరేకంగా శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించడంతోపాటు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పలువురు మహిళా కాంగ్రెస్ నేతలు సైతం కొండా సురేఖ, సుస్మితాపటేల్‌పై విమర్శలు చేశారు.

### సోనియా, రాహుల్

## నాకు దేవుళ్లతో సమానం

**అధిష్ఠానానికి వ్యతిరేకంగా మాట్లాడలే**

**'నోటీసు' వెనక్కి తీసుకోండి: చిన్నారెడ్డి**



**హైదరాబాద్ :** కాంగ్రెస్ అధిష్ఠానాన్ని విమర్శించే ఉద్దేశం తనకు లేదని, 19 78లో కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్నప్పట్నుంచీ ఇప్పటివరకు పార్టీలోనే కొన సాగుతున్నానని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి స్పష్టం చేశారు. గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారం భోత్సవంలో తాను చేసిన వ్యాఖ్యలు అధిష్ఠానాన్ని ఉద్దేశించినవి కాదని పేర్కొన్నారు. తన వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి జారీ చేసిన నోటీసుకు శనివారం గాంధీభవన్‌లో క్రమశిక్షణా కమిటీ ఉపాధ్యక్షుడు శ్యామ్ మోహన్ రావుకు ఆయన లిఖిత పూర్వక వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘం నాయకుడిగా, ఇందిరా గాంధీ 1978లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు చేరి.. ఇప్పటివరకు కాంగ్రెస్‌లోనే కొన సాగుతున్నానని వివరించారు. నాటి నుంచి ఏనాడూ కాంగ్రెస్ అధిష్ఠానానికి (మిగతా 7లో)

# జీవో 22ఏ భూముల జాబితాపై
# సమగ్ర విచారణ జరపాలి

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్**

**వాస్తవం : మనోహరాబాద్:**

జిల్లాలో జీవో 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన తప్పిదాలు,అక్రమ చేర్పులు,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు.అలాగే శనివారం నత్తి మల్లేష్ ముదిరాజ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి తూప్రాన్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22ఏ జాబితాలో చేర్చిన,తొలగించిన భూముల వివరాలను గ్రామం, మండలం,సర్వే నంబర్ వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.ధరణి/భూభారతి డిజిటల్ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి,తప్పుగా నిషేధిత జాబితాలో చేరిన భూములను గుర్తించి రైతులకు,యజమానులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అక్రమాలకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన,అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,మొత్తం వ్యవహారం పై స్వతంత్ర న్యాయ విచారణ లేదా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణ బీజేపీ అధ్యక్షులు జానకిరామ్,మండల అధ్యక్షులు పోచయ్య ముదిరాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి కుంట రాజు, మనోహరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

# మర్రిముచ్చాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వాస్తవం : కొమురవెల్లి**

శనివారం కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగని రవి, జీపీఓ స్వామి, పంచాయతీ కార్యదర్శి విక్రం మరియు వార్డు మెంబర్లు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగని రవి మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా, సులభంగా సేవలు అందుతాయని తెలిపారు.



గ్రామ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కొనియాడారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

# కావాల్సినంత క్రషర్ల దుమ్ము

**అధ్వాన్నంగా గూడపాడు - పరకాల డబుల్ రోడ్డు**

**కంకరపై జారిపడి నిత్యం ప్రమాదాలు**

**పట్టించుకోని అధికారులు**

**వాస్తవం : ఆత్మకూర్**

హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం గూడపాడు జంక్షన్ నుండి పరకాల వెళ్లే ప్రధాన డబుల్ రోడ్డు స్టోన్ క్రషర్ల వల్ల నరకంగా మారింది.రోడ్డుకు ఇరువైపులా ఆర కిలోమీటర్ నుండి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న క్రషర్ మిల్లుల నుండి వందలాది టిప్పర్లు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కవర్లు లేకుండా, ఓవర్ లోడ్‌తో కంకర, డస్ట్, మెటల్ తరలిస్తున్నారు. దీంతో రోడ్డుపై తారు కనిపించకుండా కంకర రాళ్లు, దుమ్ము పేరుకు పోయింది.ఇది డబుల్ రోడ్డు అయిన ప్పటికీ మధ్యలో డివైడర్ లేకపోవడంతో ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్డుపై ఉన్న



కంకర, దుమ్ము వల్ల ఆర్టీసీ బస్సులు, కార్లు, లారీలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బైక్ పై వెళ్లేవారు కంకరపై జారిపడి గాయాలపాలవుతున్న ఘటనలు నిత్యం జరుగుతున్నాయని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్రషర్ మిల్లుల నుండి వస్తున్న దుమ్ము వల్ల పక్కనే ఉన్న పంట పొలాలు దెబ్బతింటున్నాయనీస్థానికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత మైనింగ్, కాలుష్య నియంత్రణ మండలి, ఆర్టీఏ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఓవర్ లోడ్ టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని, రోడ్డుపై పేరుకుపోయిన కంకరను తొలగించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పేద విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్ షిప్ అందజేత



**వాస్తవం : మాడుగులపల్లి :**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయోస్టడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్ షిప్‌లో భాగంగా ఉపకార వేతనాలను ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి మరియు ఎంఈఓ వెంకటమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల విధ్యభ్యాసానికి చేయూత అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని విద్యార్థుల ఉన్నత విద్యకు స్కాలర్ షిప్‌లు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రగతి ట్రేడర్స్ కుక్కడం ప్రొప్రైటర్ ఏలుగూరి సైదులు , సమీర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో కూలిన ఏడంతస్తుల భవనం

**శిథిలాల కింద ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు**

**కొండాపూర్ :** రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొండాపూర్‌లో ఏడంతస్తుల భవనం శనివారం మధ్యాహ్నం కుప్పకూలింది. అయితే శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో అగ్నిమాపక, పోలీసులు, హైడ్రా బృందం గాలింపు మొదలు పెట్టారు. మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్య నగర్‌లో 50 గజాల స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణం పూర్తిగా కుప్పగిలింది.నాలను అనుకుని అక్రమంగా తక్కువ స్థలంలో ఏడు అంతస్తు లతో నిర్మిస్తున్న హాస్టల్ భవనం ఒక్కసారిగా కుప్పకూలి పక్కనే ఉన్న ఆపార్టుమెంట్‌పై పడడంతో పాక్షికంగా దెబ్బతి న్నాయి. శిథిలాల కింద పడి ఇద్దరు మృతి చెందారు. పక్క న ఉన్న ఆపార్ట్ భవనంపై శిథిలాలు పడడంతో భార్యభర్తలు రమణారెడ్డి, సంయుక్తకు గాయాలయ్యాయి.ఘటన జరిగిన సమయంలో హాస్టల్ లోని అందరూ భయంతో పరు గులు తీశారు. హైడ్రా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు మొదలు పెట్టి ఇద్దరు మృత దేహాలను బయటకు తీశారు. మృతులు ఎవరనేది ఇంకా తెలియ రాలేదు.మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్య నగర్ లో 50గజాల స్థలంలో చేప ట్టిన అక్రమ నిర్మాణం పూర్తిగా కుప్పగిలింది. భవనంలో మనుషులు ఉన్నారా, లేదా అన్నది ప్రశ్నగా మారింది. నిర్మాణంలో ఉన్న భవనం కూలి పక్కనే ఉన్న వైట్ ఫీల్డ్‌లో ఉన్న మరో అపార్ట్‌మెంట్‌పై కూలింది.



# రైతులు పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి స్రవంతి**

**వాస్తవం : మనోహరాబాద్:**



మార్కెట్‌లో అందుబాటులో ఉన్న బీపీటీ-5204, హెచ్ ఎంటీ సోనా,జై శ్రీరామ్, కేఎన్ ఎం-1638, కేఎన్ ఎం-7715,ఆర్ఎన్ఆర్-15048,డబ్ల్యూజిఎల్ 44 తదితర రకాల విత్తనాలతో సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి తెలిపారు.విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోకపోతే పంట విక్రయ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఆన్లైన్లో పంట వివరాలను నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500 రూపాయలు వస్తాయని స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ముందుగానే పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఈ నెల 24న ఐటీడీఏ ఉట్నూర్ ముట్టడి

**నాయకపోడ్ హక్కుల పరిష్కారం కోసం పిలుపు**



**వాస్తవం : జైపూర్**

ఆదివాసీ నాయకపోడ్‌ల హక్కుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న ఐటీడీఏ ఉట్నూర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ జైపూర్ మండల అధ్యక్షుడు బిస్కుల రవి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంజి రాజన్న పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకపోడ్‌ల హక్కులను ప్రభుత్వం గుర్తించి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జైపూర్ మండలంలోని నాయకపోడ్ సోదరులు, కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ మండల ప్రధాన కార్యదర్శి పాత శివకృష్ణ, ఉపాధ్యక్షుడు పెద్దల తిరుపతి, ప్రచార కార్యదర్శి పల్ల రాజుకుమార్, కులస్థులు మనుబోతుల రాజుకుమార్, కూన శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు

**బయ్యారం, అంకుసాపూర్‌లో ఘనంగా పంపిణీ**



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని బయ్యారం, అంకుసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన కుటుంబాలకు శనివారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. బయ్యారంలో సర్పంచ్ ఇనుగాల లింగయ్య, అంకుసాపూర్‌లో సర్పంచ్ సోదరి కల్పన దేవయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అం దేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులతో పాటు వివిధ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు చేతికి అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమాల్లో ఉపసర్పంచులు జాగిరి శ్రీనివాస్ గౌడ్, కర్క ఉమాశంకర్, వార్డు సభ్యులు సాగే మహేష్, పసుల సురేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాబు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మరెడ్డి, రేషన్ డీలర్ భారీ పాషా, గ్రామస్తులు ననుబోతుల సమ్మయ్య, పసుల భాను ప్రసాద్, అయిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లకు
# దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ ప్రతిమర్ సింగ్**

**వాస్తవం : మనోహరాబాద్:**



నూతన చేయూత పింఛన్ల కోసం అర్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీలోగా దర ఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. మండల, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తుల సమర్పణ,పరిశీలనకు సంబంధించి కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 8008556112 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు. దివ్యాంగుల యూడీఐడీ కార్డుల కోసం ఈ నెల 26న మెదక్ జడ్పీహెచ్‌సీలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# దైవిక వ్యర్థాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన

**గాజులరామారం సర్కిల్‌లో**

**0.5 టన్నుల దైవిక వ్యర్థాల సేకరణ**

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ**



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "దైవిక వ్యర్థాల సేకరణ-2026" కార్యక్రమంలో భాగంగా శనివారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని చిత్తారమ్మ దేవాలయం వద్ద దైవిక వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 45 మంది పౌరులు నమోదు చేసుకుని, తమ ఇళ్లలో ఉన్న పాత, దెబ్బతిన్న లేదా వినియోగంలో లేని దేవతా చిత్రాలు, ఫొటో ఫ్రేములు, విగ్రహాలు తదితర దైవిక వస్తువులను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం సుమారు 0.5 టన్నుల దైవిక వ్యర్థాలను సేకరించారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ పాత, దెబ్బతిన్న దేవతా చిత్రాలు, ఫొటోలు, ఫ్రేములు, విగ్రహాలు తదితరాలను గౌరవప్రదంగా సేకరించారు. అనంతరం శాస్త్రోక్తంగా ఉద్వాసన పూజ నిర్వహించి, సేకరించిన వస్తువులను గాజు, ఫ్రేములు, ఫొటోలు, పుస్తకాలు, విగ్రహాలు తదితర విభాగాలుగా వేరు చేశారు. అనంతరం వాటిని పునర్వినియోగ ప్రక్రియకు పంపేందుకు సిద్ధం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పౌరుల నుంచి వారి అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా ప్రజల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగం మరియు దైవిక వస్తువులను గౌరవప్రదంగా నిర్వహించడంపై మరింత అవగాహన పెరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం కావడం పట్ల గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు. వెం కట్ రాములు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నిఖిల్ రెడ్డి, సహాయ ఇంజనీర్ స్వాతి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోంది

**డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో**

**వరంగల్ వెస్ట్ ఎస్ ఐ ఆర్ ఫేజ్-2 శిక్షణ శిబిరం**

**వాస్తవం : హనుమకొండ జిల్లా ప్రతినిధి**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ వెస్ట్ నియోజకవర్గ స్థాయి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ఫేజ్-2) పై రెండో విడత శిక్షణ శిబిరం శనివారం ఘనంగా జరిగింది. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గోదాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. టీపీసీసీ పార్లమెంట్ కోఆర్డినేటర్ నజీర్, టీపీసీసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చే జేబు సంస్థలుగా మార్చుకుందని, ఈడీ దాడుల్లో 90 శాతానికి పైగా ప్రతిపక్ష నేతలపైనే జరిగాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు గత రెండున్నర నెలలుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తున్నారని తెలిపారు. బీఎల్‌ఏల లిస్ట్‌లను సమర్పిస్తే ఎన్నికల సంఘం నమోదు చూపించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో సుమారు 20 శాతం ఓట్లు తొలగించబడటం, మరికొన్ని ఓట్లకు నోటీసులు జారీ చేయడం ఆందోళనకర పరిణామమన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు నమోదును తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది అని, ప్రతి ఓటు విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు.





# లద్నూరు రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర నిపుణుల బృందం

**లీకేజీలు, సాగు భూములపై కీలక సూచనలు**

**వాస్తవం : మద్దూరు**



మద్దూరు మండల పరిధిలోని లద్నూరు రిజర్వాయర్‌ను కేంద్ర, రాష్ట్ర నిపుణుల బృందం శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. రిజర్వాయర్ పెండింగ్ పనులను ఎక్స్‌పర్ట్, చైర్మన్ విజయ్ దేశాయ్, జియో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కృష్ణయ్య, శ్రీకాంత్, డీఈ నర్మదా రావు, ఏఈ వెంకట్ తదితరులతో కూడిన బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రిజర్వాయర్‌లో నీటి నిల్వ పరిస్థితి, కట్ట పటిష్టత, కట్ట కింద భాగంలో ఏర్పడుతున్న నీటి లీకేజీలు, రిజర్వాయర్ పరిధిలో సాగు చేస్తున్న భూములు, రహదారి తదితర అంశాలను నిపుణులు పరిశీలించారు. రిజర్వాయర్ పరిధిలో ప్రస్తుతం సాగు చేస్తున్న పొలాలను ఇకపై వినియోగించవద్దని నిపుణులు సూచించారు. రిజర్వాయర్ భద్రత దృష్ట్యా సాగు భూములను పూర్తిగా తొలగించేలా గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. అదే విధంగా రిజర్వాయర్ కట్ట కింద భాగంలో రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన నిపుణులు, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కట్ట కింద కనిపిస్తున్న నీటి లీకేజీలను ప్రత్యేకంగా పరిశీలించి, వాటికి గల కారణాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. లీకేజీలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేసి, అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏఈకి నిపుణుల బృందం సూచించింది. రిజర్వాయర్ భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, కట్ట పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని నిపుణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**మాడుగులపల్లిలో**

## మన గ్రోమోర్ ఎరువుల దుకాణం ప్రారంభం



**వాస్తవం : మాడుగులపల్లి :**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మన గ్రోమోర్ ఎరువులు పురుగుమందుల దుకాణాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శివకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ స్థానిక నాయకులు మాట్లాడుతూ, మండల పరిధిలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరలకే అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని, నకిలీ ఎరువులు అమ్మినా లేదా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు అంతేకాకుండా, ఈ కేంద్రం ద్వారా రైతులకు పంటల సాగు విధానంపై, సరైన మోతాదులో ఎరువుల వినియోగంపై తగిన సలహాలు అందించాలని కోరారు మండల కేంద్రంలోనే ఈ షాపు అందుబాటులోకి రావడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు ?ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అరూరి నరేష్, ఎస్.ఐ సురేష్ యాదవ్, ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న, సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మన గ్రోమోర్ సిబ్బంది మురళి,కృష్ణంరాజు, జోనల్ హెడ్ రాజేష్,జోనల్ మార్కెటింగ్ మేనేజర్ శేషు,నల్గొండ ఏరియా మేనేజర్ అశోక్, మాడుగులపల్లి మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ నాగార్జున పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రేణుక ఎల్లమ్మ, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల**

## 4వ వార్షికోత్సవ వేడుకల్లో తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు



**వాస్తవం : మేడిపల్లి :** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 4వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంద రూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా ఇలాంటి పూజా కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమని తెలిపారు. వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చంద్రారెడ్డికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్తూరి సాయి,దేవరాజు, భాను, కృష్ణ,శేఖర్, రాజు, మధుకర్ రెడ్డి, సంగమేష్, శ్రవణ్ రెడ్డి, రమ , భక్తులు, స్థానిక నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

**భారతి సిమెంట్ విక్రయాల్లో**

## వరుసగా 12వ సారి తెలంగాణ స్టేట్ టాపర్‌గా సవేరా ఏజెన్సీస్




**వాస్తవం : మేడిపల్లి :** భారతి సిమెంట్ విక్రయాల్లో సవేరా ఏజెన్సీస్ మరో అరుదైన ఘనతను సాధించింది. వరుసగా 12 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాప్ సేల్స్ పెర్ఫార్మర్‌గా నిలిచి, తన సత్తాను మరోసారి చాటుకుంది. 2026 ఆగస్టు 21న స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో నిర్వహించిన ఆఫ్‌సైట్ బిజినెస్ రివ్యూ మీట్ సందర్భంగా సవేరా ఏజెన్సీస్‌కు తెలంగాణ స్టేట్ టాపర్ అవార్డును ప్రదానం చేశారు. భారతి సిమెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ హరీష్ కామర్తి, వైస్ ప్రెసిడెంట్ సేల్స్ కొండల్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును సవేరా ఏజెన్సీస్ ప్రతినిధులు అందుకున్నారు. ఈ సందర్భంగా సవేరా ఏజెన్సీస్ భాగస్వాములు తీగల శంకర్ రెడ్డి, స్వప్న, జక్క వెంకట్ రెడ్డి, క్రాంతి మాట్లాడుతూ, ఈ ఘనత తమ సంస్థపై నమ్మకం ఉంచిన కస్టమర్లు, డీలర్లు, భాగస్వాములు మరియు సంస్థ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు. వరుసగా 12 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధత, నాణ్యత మరియు సేవా దృక్పథంతో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సవేరా ఏజెన్సీస్‌కు లభించిన ఈ ఘనత పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# రెంటికి చెడ్డ రేవడిలా కాసిపేట రోడ్డు

**టోల్గేట్ రుసుము తప్పించుకోవడానికి**

**ప్రజల ఊసురు తీస్తున్న వైనం**

**మరమ్మత్తులు చేయండి అంటే**

**మట్టి పోసి పోతున్నరు**



**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని ప్రధాన రహదారి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారయ్యింది, వివరాల్లోకెళ్తే అనునిత్యం దేవపూర్ ఫ్యాక్టరీకి వెళ్లి వస్తున్నటువంటి భారీ వాహనాలు నేషనల్ హైవే 363 మందర్రిలో ఉన్నటువంటి టోల్గేట్ ద్వారా వెళ్ళవలసి వస్తుండడంతో ఆ టోల్గేట్ రుసుముని తప్పించుకోవడానికి కాసిపేట బైపాస్ రోడ్డు ద్వారా వెళ్లవలసిన భారీ వాహనాలు కాసిపేట ఊర్లో నుంచి వెళ్లడం వలన రోడ్డు మీద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి మనుషులు కూడా నడవలేనటువంటి పరిస్థితికి చేరుకుంది. ఈ రోడ్డు అటు ముత్యం పల్లి గ్రామపంచాయతీకి ఇటు కాసిపేట గ్రామపంచాయతీకి మధ్యలో ఉండటం వలన ఈ విషయం గురించి ప్రజాప్రతినిధులకు తెలియజేస్తే ఈ రోడ్డులో ఉన్న గుంతల్లో మట్టి పోసి పోతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపెట్టడం లేదని,ఇదేంటి అని అడిగితే ఈ రోడ్డు మా గ్రామపంచాయతీ పరిధిలోకి రాదు అంటే మా గ్రామపంచాయతీ పరిధిలోకి రాదు అని ఇరు గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు చేతులు దులిపేసుకుంటున్నారు అని కాసిపేట ప్రజలు వాపోతున్నారు. అనునిత్యం ఉన్నత అధికారులు ఈ రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సమస్యను చూసి చూడనట్టు వెళ్ళిపోతున్నారే తప్ప ఎటువంటి పరిష్కారం చూపెట్టడం లేదని,ఇక రోడ్డు పొడవునా గుంతలు ఉండడంతో ద్విచక్ర వాహన దారులు ఆ గుంతల మధ్యలో ఉన్నటువంటి రోడ్డు మీద నుంచి వెళ్లడానికి ఒక చిన్న పాటి సర్కస్సే చేయాల్సి వస్తుందని ఒకవేళ కింద పడితే కాళ్లు



చేతులు విరుగుతాయని తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారని తమ బాధని వెళ్లబుచ్చుతున్నారు. ఇకనైనా ఇరు గ్రామపంచాయతీల ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నత అధికారులు ఈ సమస్యను పరిశీలించి ఈ రోడ్డుకి మరమ్మతులు చేయించాలని కోరుతున్నామన్నారు.

## మండల కేంద్రంలో అధ్వాన్నంగా ప్రధాన రహదారి




**వాస్తవం : మద్దూరు**

దూల్మిట్ట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి బురద, గుంతలతో అధ్వానంగా మారడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలకు గుంతల్లో నీరు, బురద చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. గుంతల్లో వాహనాలు అదుపుతప్పి వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతు న్నారు. ప్రధాన రహదారి ఇంత అధ్వానంగా మారినప్పటికీ మండల అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, వృద్ధులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాల ముప్పు పెరుగు తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి రహదారిపై ఉన్న గుం తలను పూడ్చడంతో పాటు బురద సమస్యను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రధాన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టి ప్రజలకు, వాహనదారులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వృద్ధులు, బీడీ కార్మికుల నుండి చేయూత పింఛన్ దరఖాస్తులను స్వీకరించాలి

**తిప్పారపు శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి**

**వాస్తవం : బెజ్జంకి :**

వృద్ధులు, బీడీ కార్మికుల నుండి చేయూత పింఛన్ దరఖాస్తులను స్వీకరించాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం బెజ్జంకి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టిన 'చేయూత' (సామాజిక భద్రతా) కొత్త పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియలో అత్యంత కీలకమైన పేద వర్గాలను విస్మరించడం సరికాదన్నారు. వృద్ధులు, లక్షలాది మంది బీడీ కార్మికుల నుండి ప్రస్తుతం సేకరిస్తున్న కొత్త పింఛన్ల దరఖాస్తులను స్వీకరించకపోవడం విచారకరమని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వీరి దరఖాస్తులను కూడా స్వీకరించి, పెన్షన్లు అందజేయాలని సీపీఎం మండల కమిటీ తరపున డిమాండ్ చేసా రు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి అర్హుడికి సామాజిక భద్రత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం, నేడు క్షేత్రస్థాయిలో వీరి దరఖాస్తు




లను స్వీకరించకపోవడంతో వీరు ప్రభుత్వ సహాయం అందక రోడ్డున పరిస్థితి నెలకొన్నది అన్నారు . ప్రస్తుతం స్వీకరించే చేయూత కొత్త పింఛన్ల దరఖాస్తులు స్వీకరించేలా పోర్టల్లో మరియు ఆన్లైన్లో వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దరఖాస్తులకు విధించిన ఆగస్టు 31 తుది గడువును పెంచాలని డిమాండ్ చేశారు. దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా తక్షణ మే పింఛన్ల మొత్తాన్ని పెంపుదల చేసి, అర్హులందరికీ కొత్త పెన్షన్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి సాయికృష్ణ ,సంఘ ఎల్లయ్య ,బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణకే ప్రాధాన్యం

**అక్రమ కేసుల ఆరోపణలు పచ్చి అబద్ధం**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్**

**వాస్తవం : వర్ధన్నపేట**

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టం అందరికీ సమానమేనని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారమే చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అక్రమ కేసుల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన ఖండించారు శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ పేరుతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగించడంతో పాటు, జాతీయ జెండా నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. మున్సిపల్ అధికారులు, పోలీసులు తమ విధుల్లో భాగంగానే చట్టపరమైన చర్యలు తీసుకున్నారని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్షసాధింపు లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు




చేస్తున్నారని వెంకన్న గౌడ్ విమర్శించారు. గతంలో నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసిన వారు ప్రస్తుతం ప్రజా పాలనపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

**పోలీసుల విధుల్లో రాజకీయ జోక్యం తగదు**

శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల బాధ్యత అని, తప్పు చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. జాతీయ జెండా గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, అయినవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, చిట్టూరి రాజు, సిద్ధం లక్ష్మీనారాయణ, మరుపట్ల అరుణ, సాయికుమార్, తీగల సునిత తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగేళ్లలోపు చిన్నారులకు ఆ మందులు వాడొద్దు

### కేంద్రం కీలక ఆదేశాలు



**ఢిల్లీ:** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్ , ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్‌తో కూడి న ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔష ధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసిం ది.సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై 'ఈ ఫిక్స్ డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్లలోపు పిల్లలకు ఇవ్వరాదు' అనే హెచ్చరికను తప్పని సరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా.. తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్లలోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావంచూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధాలు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టంచేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

## ఖరీఫ్ సీజన్ వేళ షట్‌డౌనా?

**రామగుండం ఎరువుల కర్మాగారం మూసివేతపై**

**కేంద్రం జోక్యం చేసుకోవాలి : మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, ఆగస్టు 22:** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దీని వల్ల సుమారు 10 రోజుల పాటు యూరియా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా డిమాండ్ అధికంగా ఉన్న వేళ ఈ షట్‌డౌన్ ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. గత ఖరీఫ్ సీజన్‌లో112 రోజుల పాటు ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి నిలిపివేశారని గుర్తు చేశారు. ఈ సంస్థ తరచూ షట్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా రైతులకు యూరియా అందించడంలో ఆర్ఎఫ్‌సీఎల్ కీలకమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం షట్‌డౌన్‌ను త్వరగా ముగించి యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ లోటును ఇతర దేశీయ ప్లాంట్లు, దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని కేంద్రానికి ఆయన విన్నవించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగినంత యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఆగస్టు 22 నుంచి రామగుండం ఎరువుల కర్మాగారాన్ని షట్‌డౌన్ చేసిన సంగతి తెలిసిందే.

# ‘వాస్తవం’ వార్తకు స్పందన

## రోడ్డు గుంతలను నింపుతున్న చందుర్తి గ్రామపంచాయతీ

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద నుండి తెలంగాణ అమరవీరుల స్మరణ స్తూపం వద్దకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారడంతో “వాస్తవం” దినపత్రిక వార్త ప్రచురితం కాగా గ్రామపంచాయతీ స్పందించింది. రోడ్డు గుంతలుగా మారడంతో ప్రయాణీకులకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి. చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం శనివారం రోడ్డుపై ఉన్న గుంతలను కంకర సిమెంట్ తో నింపుతున్నారు. గుంతలమయం తొలగించడంతో ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


వాస్తవం
2026-08-11
https://www.vasthavam.com/
చందుర్తిలో అధ్వాన్నంగా రోడ్డు
అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోరా
వాస్తవం : చందుర్తి
చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చౌరస్తా బస్టాండు నుండి తెలంగాణ అమరవీరుల స్మరణ స్తూపం వద్ద కు ఉన్న రోడ్డు అధ్వాన్నంగా మారింది. అడుగడుగునా గుంతల మయంగా మారాయి. చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తెలంగాణ బ్యాంకు, కేడీసీసీ బ్యాంకు లకు, కోరుట్ల, వేముల

# జస్టిస్ ఫర్ రూపారెడ్డి

## న్యాయం జరిగే వరకు పోరాటం

**వాస్తవం : నిర్మల్ జిల్లా ప్రతినిధి**




నల్గొండ జిల్లా కొండమల్లే పల్లి లోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి పై జరిగిన దారుణ హత్యను నిరసిస్తూ తానూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ జస్టిస్ ఫర్ రూపారెడ్డి అనే నినాదంతో రోడ్డెక్కి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మౌనం పాటించారు.ఆమెకు ఘనంగా నివాళులర్పించి, రూపారెడ్డికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పే టీచర్ పై ఇలాంటి అమానుషంగా హత్య చేయడం అత్యంత దారుణమని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత కల్పించడంతో పాటు ఉపాధ్యాయులు, విద్యా సిబ్బందికి కూడా రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రూపారెడ్డి హత్యకు పాల్పడిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మరో సారి జరగకుండా ప్రభుత్వం పోలీసు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ర్యాలీ అనంతరం రూపారెడ్డి హత్యకు బాధ్యులైన దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు ఫిర్యాదు అందజేశారు. నిందితులకు కఠినంగా శిక్షించి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తానూర్ మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల.విద్యార్థులు,ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పన

**ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్**

**వాస్తవం : నిర్మల్ : ఆగస్టు 22**




సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీకి సంబంధించి శాఖల వారీగా పూర్తి వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్.అధికారులనుఆదేశించారు.శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పన పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రణాళిక శాఖ అందించిన ప్రకారం క్షేత్రస్థాయిలో అవసరమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రచురించే హ్యాండ్ బుక్ జిల్లా అధికారిక రికార్డుగా నిలుస్తుందని, శాఖల వారీగా ఇచ్చే గణాంకాలలో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి కచ్చితత్వం ఉండాలని స్పష్టం చేశారు. సమాచారం పునరావృతం కాకుండా ఉండేందుకు వివిధ శాఖల అధికారులు ఒకరికొకరు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.అధికారులు సమర్పించే ఈ సమగ్ర నివేదికలు జిల్లా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో సరిగ్గా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమా వేశంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, సిపివో గంగారెడ్డి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారానికి వేదిక

# జాతీయ లోక్ అదాలత్

**అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఈ. ప్రమిద**



**వాస్తవం : హుస్నాబాద్ :**

కక్షిదారులు తమ యొక్క కేసులను సత్వరంగా పరిష్కారం చేసుకోవడానికి వేదికగా జాతీయ లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఈ. ప్రమిద అన్నారు. సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ ఉన్న సందర్భంగా శనివారం హుస్నాబాద్ కోర్టు హాల్ లో లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, బెజ్జంకి ఎస్ఐ తిరుపతి, కోహెడ ఏఎస్ఐ మొగిలి నాయక్,న్యాయవాదులు బాకం సంపత్ కుమార్, కన్నోజు రామకృష్ణ, చిత్తారి హనుమయ్య, జుమ్లాల్ నాయక్, జే. కిరణ్ కుమార్, సుంకే రాజశేఖర్, దీకొండ ప్రవీణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే మా సేవా ధ్యేయం

**ఒకేరోజు ఇద్దరు అనాథలకు అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్**



**వాస్తవం : పటాన్ చెరు**

పటాన్ చెరు పట్టణంలోని ఎం.జీ రోడ్ మహంకాళి దేవాలయం వద్ద అనారోగ్యంతో రోడ్డు పై ఉన్న ఓ వ్యక్తిని స్థానికుల సమాచారంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. అదేవిధంగా పటాన్ చెరు బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందారు. వీరిద్దరి వివరాలు తెలియకపోవడంతో పాటు, వారి కుటుంబ సభ్యులు లేదా బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరికీ అంత్యక్రియలు నిర్వహించారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్**



**వాస్తవం : బెజ్జంకి : ఆగస్టు 22**

ఇటీవల బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలో అకాల మరణం చెందిన ఎలకంటి మణెమ్మ,, సాన భాగయ్య, గౌరవేణి లక్ష్మీ,ఎల్లుమెట్ల లక్ష్మిల కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,రావుల నర్సయ్య,జెల్ల ప్రభాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు అమరాజు ప్రశాంత్,పుల్ల పోచయ్య,ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి,కోరుకొప్పుల సంపత్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు బీరువా డొనేట్ చేసిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవం : అందోల్**

జోగిపేట సిపిఎస్ ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ నాయకులు ఒక బీరువాను డొనేట్ చేశారు. పట్టణంలోని ప్రముఖ వ్యాపారులు ,కాంగ్రెస్ నాయకులు, సురోత్తం రెడ్డి, సారా శివకుమార్‌లు పాఠశాల ఆఫీస్‌లో రికార్డులు భద్రపరచడానికి బీరువా లేకపోవడంతో పాత రికార్డులన్నీ పాడైపోతున్నాయని తమ దృష్టికి తీసుకువచ్చారని స్పందించిన ఇరువురు ఒక బీరువాను డొనేట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పాఠశాలలో ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలప డంతో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరి మేడం మాట్లాడుతూ వర్షాలు పడితే పాఠశాల ఆవరణలో మొత్తం చిత్తడిగా మారుతుందని నడవడానికి కూడా వీలు లేకుండా ఉంటుందని తెలిపారు. అలాగే క్లాస్ రూములకు తలుపులు కూడా శిథిలా వస్థకు చేరాయని, వర్షం పడితే బిల్డింగ్ ఉరుస్తుందని తెలిపారు. దానికి స్పందించిన వారు త్వరలోనే పాఠశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరి, ఉపాధ్యాయులు జనార్దన్ గౌడ్, అహ్మద్ పాషా, శ్రీలత ,వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎక్లారలో ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ సిబ్బంది




**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని శనివారం రోజున వన మహోత్సవంలో భాగంగా మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లార గ్రామంలో శనివారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 200 ఈత మొక్కలు నాటారు. బిచ్కుంద ఆబ్కారీ శాఖ, గౌడ సంఘం, గ్రామస్థుల సహకారంతో కార్య క్రమం నిర్వహించారు. జిల్లా ఆబ్కారీ అధికారి ఈఎస్ ముకుందరెడ్డి ఆదేశాల మేరకు మొక్కలు నాటినట్లు ఎస్ఐ నాగేష్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది దేవీ సింగ్, రమేష్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్**

**వాస్తవం : పటాన్‌చెరు**



అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళి కాబద్ధమైన అభివృద్ధితో ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తాము, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. శనివారం అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్ కాలనీ, సాయి రామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం కాలనీ, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. మొత్తం రూ.8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే నేరుగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్ పూర్ పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందిస్తున్నామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు సైతం తాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కాలనీల్లోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన మేరకు అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అమీన్‌పూర్‌లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల కారణంగా విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ప్రాంత అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు పర్యవేక్షిస్తూ, వాటి నాణ్యతపై సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేస్తూ, అవసరమైన చోట నిధులు సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అమీన్ పూర్‌లో అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, డిఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, మల్లేష్, కృష్ణ, రాములు, బిజిలి రాజు, జగదీష్, బాలరాజు, చంద్రశేఖర్, యూసుఫ్, మల్లేష్, బాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రూపారెడ్డి హత్యకు నిరసనగా ఎల్కతుర్తిలో భారీ ర్యాలీ

**ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి : ట్రస్మా డిమాండ్**

**వాస్తవం :ఎల్కతుర్తి**




నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ రూపారెడ్డి ఘోర హత్యను నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు శాంతియుతంగా సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న వారు రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ట్రస్మా అధ్యక్షుడు ఎన్. సుదీర్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపై ఇలాంటి దాడులు జరగడం సమాజానికే సిగ్గుచేటన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం భయాందోళనల మధ్య విధులు నిర్వహించాల్సి వస్తోందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే క్రమంలో ఉపాధ్యాయులు చేసే సూచనలను, మందలింపులను నేరపూరిత చర్యలుగా చూడకూడదని, వారికి చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. విద్యార్థుల ప్రవర్తన, సెల్‌ఫోన్ వినియోగం, నగదు ఖర్చు వంటి అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని సుదీర్ సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలి




**సీతారాం ధూళిపాళ**

**వాస్తవం : రాజేంద్రనగర్**

మణికొండ-ఓయూ కాలనీ రోడ్డు విస్తరణకు తక్షణ చర్యలు చేపట్టాలని మణికొండ ప్రజా ఐక్యవేదిక కన్వీనర్ సీతారాం ధూళిపాళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం సీతారాం ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు మర్రిచెట్టు నుండి ఓయూ కాలనీ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో సాధారణ సమయంలోనే ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉంటుందని అన్నారు. సాయంత్రం సమయాలలో పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని చెప్పారు. దీంతో వాహనదారులు, పాదచారులు, వృద్ధులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు తీసుకోవాల్సిన చర్యలలో భాగంగా రహదారిలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగించాలని సూచించారు. ప్రజల పన్నుతో 10 కోట్ల వ్యయంతో నిర్మించిన ట్రైల్స్ రోడ్, పంచవటి కాలనీ బాక్స్ డ్రేయిన్ పై రోడ్డు మార్గం కేవలం ఒక బిల్డర్ వినియోగించడం సిగ్గుచేట న్నారు. ప్రస్తుత రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించేందుకు శివపురి నుంచి చిత్రపురి వరకు జన చైతన్య కాలనీ మీదుగా ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణం జరగాల న్నారు. ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ కార్యాలయం తరలింపు తో పాటు రహదారి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల డిమాండ్ అమలు కోసం నిరంతరం పోరాడేందుకు ఒక ప్రత్యేక యాక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# జగద్గిరిగుట్టలో 22 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**నలుగురు వ్యక్తులు అదుపులోకి**

**అక్రమ రవాణాపై పోలీసుల దర్యాప్తు**

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ:**

విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాదేవపురం ప్రాంతంలో ఎస్ఓటీ కుత్బుల్లాపూర్ సిబ్బంది మరియు జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా అక్రమంగా గంజాయి చాక్లెట్లను రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. బురానీ కమల్ సింగ్ , భడ్డా నేపాల్ సింగ్ ,భడ్డా దీపక్ సింగ్ , జ్యోతి కౌర్ ఏ కాళి అనేనలుగురు వ్యక్తుల వద్ద అక్రమంగా తరలిస్తున్న గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గంజాయి చాక్లెట్లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు, ఈ అక్రమ రవాణా వెనుక మరెవరెవరి ప్రమేయం ఉంది అనే అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు.



# డీసీసీ రేసులో డాకూరి శివశంకర్

**వాస్తవం : అందోల్**



సంగారెడ్డి డిసిసి అధ్యక్ష రేసులో బీసీ వర్గానికి చెందిన డాకూరి శివశంకర్ నిబద్ధత నియమావళి కలిగిన నాయకుడు 75 సంవత్సరాలుగా వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని వారి తాత డాకూరి గాలయ్య ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ చైర్మన్‌గా సేవలందించారు. అప్పటి ఇందిరాగాంధీ గెలుపుకు ఎంతో కృషి చేశారు. వారి నాన్న డాకూరి జోగినాథ్ కూడా మూడుసార్లు జోగిపేటపట్టణ సర్పంచ్‌గా పట్టణానికి కాంగ్రెస్ పార్టీకి సేవలందించారు. డాకూరి శివశంకర్ జోగిపేట్ పట్ట ణ కౌన్సిలర్‌గా సేవలందించి ఒకటే పార్టీకి పరిమితమై ఏనాడు నామినేట్ పోస్టులు ఆశించలేదు. మంత్రి దామోదర రాజనర్సింహ, ఏఐసీసీ గుర్తించి సంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుకుంటున్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలతో కదలిక

**కార్మికులతో చర్చించిన కలెక్టర్లు**

**పరిష్కార ప్రత్యామ్నాయాలపై అభిప్రాయం కోరిన కార్మికులు**

**త్వరలో మరో సమావేశం**



**వాస్తవం : వరంగల్**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అజాంజాహి మిల్లు మాజీ కార్మికుల సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్‌పాయ్ లు సంబంధిత అధికారులు, పిటిషనర్లతో, కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పరిశీలిస్తున్న ప్రత్యా మ్నాయాలపై, తమ అభిప్రాయాలను తెలిపేందుకు మాజీ కార్మికులు కొంత సమయం కోరినట్లు కలెక్టర్ సత్య శారద తెలిపారు. కార్మికుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత మరోసారి సమావేశం నిర్వహించి తదుపరి చర్యలు చేపడతామని ఆమె పేర్కొన్నా రు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, అజాంజాహి మిల్లు మాజీ కార్మికులు పాల్గొన్నారు.

**జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ**

# సభ్యుడిగా సోమయ్య



**వాస్తవం : అడ్డగూడూరు :**

మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన మందుల సోమయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ సీనియర్ అసిస్టెంట్ సత్య నారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మందుల సామేలును మర్యాద పూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు అడ్డగూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, పూజారి నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.


# ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు సోదరులు, ఎరువుల డీలర్లు, వ్యవసాయ కళాశాల విద్యార్థులకు సెంట్రల్ ఫెర్టిలైజర్ యాప్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇక నుండి యూరియా, ఇతర ఎరువులు ఈ యాప్ ద్వారానే రైతు సోదరులకు అందించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దుర్గరాజు, శాస్త్రవేత్త సాయి కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, శారద, శ్వేత, రైతులు పాల్గొన్నారు.

# భారత్ నేషనల్ యూత్ వాలంటీర్‌గా వేణు



**వాస్తవం : అడ్డగూడూరు :** మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన వడ్లకొండ వేణు మై భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్లాక్ లెవల్ నేషనల్ యూత్ వాలంటీర్ గా నియమితులయ్యారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఈ అవకాశం లభించింది, యువతను దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను ప్రోత్సహించడం, వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం వంటి కార్యక్రమాల్లో వేణు సేవలందించనున్నారు. ఈ సందర్భంగా గట్టు సింగారం గ్రామస్థులు, యువత ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# దాతల సహకారంతో
# అన్నార్తులకు, పేదలకు అన్నదానం

### అన్నదానంలో సీనియర్ జర్నలిస్ట్ గొట్టె మనోహర్ మై వేములవాడ సేవా ట్రస్ట్

**వాస్తవం : వేములవాడ**

మై వేములవాడ చారిటబుల్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1960వ రోజుగా శనివారం స్థానిక టిటిడి ధర్మశాల, భీమేశ్వర రాజన్న ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పపూల ఈశ్వర్ జయంతి సందర్భంగా వీరి సతీమణి సుప్రజ, వీరి అమ్మ అంజమ్మ, అన్నయ్య వదినలు ఇప్పపూల వినోద్- పద్మ దంపతులు ఇప్పపూల అజయ్- మమత దంపతు లు, కుటుంబసభ్యులు, ఇమ్మరోజు మురళి జ్ఞాపకా ర్థం వీరి కుమారుడు కోడలు మహేందర్- కవిత దంపతులు, కుటుంబసభ్యులు, హైదరాబాద్ వాస్త వ్యు లు బద్దిపూర్ శ్రీమతి పుట్టినరోజు సందర్భంగా వీరి భర్త రమేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా వాసాల రవీందర్- భూలక్ష్మి దంపతులు, సిరిసిల్ల వాస్తవ్యులు శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పొద లకూరు చంద్రశేఖర్ రావు, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ లీలా శిరీష గైనకాలజిస్ట్ దం పతులు, శాశ్వత అన్నదాతల సహాయ సహ కారా లతో అన్న దానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.మై వేములవాడ చారిట బుల్ ట్రస్ట్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ గొట్టె మనో హర్ తన పెద్ద కుమారుడు చిరంజీవి గొట్టె సాయి గణేష్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్ర మంలో పాల్గొని సేవలందించారు. పుట్టిన రోజు, పెళ్ళిరోజు, ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నా ర్తులకు ఒక్క పూట అన్నదానం చేయలనుకునే దా తలు





ట్రస్ట్ సభ్యులను గాని, ట్రస్ట్ నంబరు 92469 393 88కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహ కులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, సీనియర్ పాత్రికేయులు గొట్టె మనోహర్ -రాజేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

# అబద్ధపు కేసుల తీరుతెన్నులపై సదస్సు

### రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించిన గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ

**వాస్తవం : పటాన్ చెరు**

అబద్ధపు కేసుల తీరుతెన్నులను పరిశీలించి, తగిన మార్గదర్శనం చేసేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ కె.ఎస్.పి.పి. ఆగస్టు 21-22 తేదీలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించింది. యుగాంతర్, ఇంటర్నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐఐఐటీ హైదరాబాద్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో భారతీయ మహిళా హక్కుల న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి, మజ్లిస్ సహ వ్యవస్థాపకురాలు ఫ్లావియా ఆగ్నెస్ కీలకోపన్యాసం చేశారు. న్యాయ, న్యాయవాద రంగాల్లో తనకున్న విస్తృత అనుభవాన్ని ఉపయోగించి, ఆమె ముఖ్యంగా గృహ హింస, లింగ సమానత్వం వంటి రంగాలలో తప్పుడు కేసుల భావన చుట్టూ ఉన్న ఆందోళనలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సులో తప్పుడు కేసుల ఆరోపణల చుట్టూ ఉన్న సంక్లిష్టతలను, న్యాయ, దర్యాప్తు





ప్రక్రియలపై వాటి ప్రభావాన్ని పరిశీలించే పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇందులో భాగంగా, చట్టపరమైన కేసులు, న్యాయ ప్రక్రియలు, మహిళల ఫిర్యాదులు, దర్యాప్తు ప్రక్రియలు, ప్రజా చర్చలో తప్పుడు కేసులు వంటి అంశాలను చర్చించారు. వివాహ చట్టం, పోక్సో కేసులు, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచార కేసులు, అఘాయిత్యాల నివారణ చట్టం, గృహ హింస చట్టాలలో తప్పుడు కేసుల సమాచారం, కథనాలను పరిశీలిస్తూ పరిశోధకులు పత్రాలను విశదీకరించారు. ఈ సదస్సులో అన్నింటినీ అనుసంధానించడం పోలీసు ఫిర్యాదుల అనుభావికత, తప్పుడు కేసుల చర్చ అనే అంశాలపై ప్యానెల్ చర్చలు కూడా జరిగాయి. ఈ సమస్య చట్టపరమైన, సామాజిక కోణాలను చర్చించడానికి న్యాయవాదులు, పరిశోధకులు, పాత్రికేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ ముక్తా గుప్తా, వసుధా నాగరాజ్ తో జరిపిన సంభాషణతో కూడిన ఒక ప్రత్యేక సమావేశం ఈ చర్చలను మరింత సుసంపన్నం చేసింది. జస్టిస్ గుప్తా తన అనుభవం, నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ సమస్యలపై న్యాయపరమైన దృక్పథాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ నైట్ ఆఫ్ ఫెమినిస్ట్ షార్ట్ ప్లేస్'తో పాటు విక్రమ్-బేతాల్ అనే సాంస్కృతిక ప్రదర్శ నలు కూడా ఉన్నాయి. ఇవి లింగం, చట్టం, సమాజంపై ఒక సృజనాత్మక దృక్పథాన్ని అందించి ఆలోచిం పజేశాయి. మొదట కె.ఎస్.పి.పి.కి చెందిన డాక్టర్ వసుధా కట్జు స్వాగతోపన్యాసం చేయగా, భారత పూర్వ రాయబారి, కె.ఎస్.పి.పి. డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ ప్రారంభోపన్యాసం చేశారు. కె.ఎస్. పి.పి.కి చెందిన గాయత్రి కెర్ఝువత్ వందన సమర్పణ చేశారు.



## సోనియా, రాహుల్ నాకు దేవుళ్లతో సమానం

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. ఢిల్లీలోని ఏఐ సీసీ కార్యాలయం, హైదరాబాద్‌లోని గాంధీభవన్‌ను పవిత్ర మందిరాలుగా భా విస్తానని తెలిపారు. పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరుల పట్ల తనకు ఎంతో గౌరవం, భక్తిభావం ఉందని.. వారు నాకు దేవుళ్లతో సమానమని తెలిపారు. అలాంటి నేతలకు వ్యతిరేక గా మాట్లాడే ప్రసక్తే లేదని, వారిని విమర్శించే ఆలోచన కూడా తనకు లేదన్నారు. తాను చేసిన ప్రసంగం స్థానిక పార్టీ నేత లు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఆవే దనకు సంబంధించిందేనని చిన్నారెడ్డి వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే ఒంటెత్తు పోకడలతో వారి ఆవేదనను వ్యక్తపర్చడం తప్ప ఎవరిపైనా అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, తనకు ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని.. నోటీసును ఉపసంహరించుకోవాలని మల్లు రవిని కోరారు.

# గీత దాటితే వేటే..

### కూతురి వ్యాఖ్యల్ని సురేఖ ఖండించాల్సింది: మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 22** : కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించే నేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించేందుకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ శనివారం గాంధీభవన్‌లో సమావేశమైంది. సుదీర్ఘ సమావేశం అనంతరం ఆ వివరాలను మల్లు రవి మీడియాకు వెల్లడించారు. మంత్రి కొండా సురేఖకు జారీ చేసిన నోటీసులకు ఆమె ఇచ్చిన లిఖితపూర్వక వివరణను క్రమశిక్షణ కమిటీ పరిశీలించిందని తెలిపారు. మంత్రి కూతురు కొండా సుస్మిత.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒక సాదారణ వ్యక్తిగా సంబోధిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యల వీడియోలను కమిటీ పూర్తిస్థాయిలో విశ్లేషించిందన్నారు. ఒక మంత్రిగా తన కూతురి వ్యాఖ్యలను కొండా సురేఖ ఖండించాల్సిందని, కానీ.. సహజ న్యాయసూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదనడం సరైంది కాదని మల్లు రవి అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంలో కొం దరు ఎమ్మెల్యేలు ఇచ్చిన ఫిర్యాదులను క్రోడీకరించి త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికిప్పుడు చర్యల సమయాన్ని వెల్లడించలేమన్నారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యల వీడియోలను క్రమశిక్షణ కమిటీ పరిశీలించిందని మల్లు రవి తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పాటు చిన్నారెడ్డి సమర్పించిన వివరణనూ విశ్లేషించామన్నారు. స్పష్టత కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డిని మరోసారి పిలిచి వివరణ తీసుకుంటామని చెప్పారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యల విషయంలో తమకు ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు అందలేదన్నారు.

## బీర్కూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ



**వాస్తవం : బీర్కూర్**

బీర్కూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రేంజర్ల అనిల్, ప్రధాన కార్యదర్శిగా కవిత పండరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అరిగే ధర్మతేజ మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. సర్పంచులందరినీ సమ న్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు ధర్మతేజకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రేంజర్ల అనిల్, సుధరాణి రాములు, ప్రధాన కార్యదర్శి కవిత పండరి, శ్రీనివాస్, రమేష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహణ

### సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక



**వాస్తవం : మద్నూర్ :**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం ఏపీఎం జగదీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా సభ్యులందరి సమక్షంలో ఆడిట్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ సాయిలు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో మండల సమాఖ్య ఆదాయం రూ.5,86,413/- సమకూరినట్టు చెప్పారు. మండలంలోని మహిళలందరూ సంఘాలో తప్పని సరిగా ఉండాలని సూచించారు. దీనిద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని చెప్పారు.ఈ సమావేశంలో మద్నూర్ మండల సమాఖ్య నూతన పాలక వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. షేక్ హసీనా బేగం అధ్యక్షురాలు (తడి హిప్పర్గ గ్రామసంఘం), పాంచల్ ప్రేమల కార్యదర్శి తెలంగాణ బతుకమ్మ గ్రామ సంఘం మద్నూర్, అనీసా బేగం..కోశాధికారిగా (రుసేగావ్ గ్రామసంఘం) ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్నూర్ మండల అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాళ్ళు, సీసీలు, అకౌంటెంట్ నర్సింగ్ పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుతో చెలగాటం

### జీవో 97 పై చర్లలో బీఆర్ఎస్ యూత్ ఆగ్రహం
### పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఊరుకోం
### ప్రభుత్వానికి బీఆర్ఎస్ యూత్ వార్నింగ్



**చర్ల : వాస్తవం**

ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 97 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం శనివారం నిరసనకు దిగింది.జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇంచార్జ్ మానె రామకృష్ణ, మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, నియోజకవర్గ యువజన నాయకులు కాకి అనిల్ సూచనలతో యూత్ మండల అధ్యక్షులు అంబోజి సతీష్, ప్రధాన కార్యదర్శి కుప్పల నిరంజన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలు మానుకోవాలని ధ్వజమెత్తారు. జీవో 97 తో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఈసెట్ ద్వారా బీటెక్ సెకండ్ ఇయర్ లోకి వెళ్లే లాటరల్ ఎంట్రీ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పీపీపీ మోడల్ లో స్కిల్ యూనివర్సిటీ నడిస్తే ఫీజులు భారీగా పెరిగి పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ అందవని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, సర్పంచ్ తుర్రం రవి, పాకలపాటి సత్యనారాయణ రాజు, బొజ్జ ప్రణయ్, పంజా రాజు, మామిడి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాంబాబు, ఉప సర్పంచ్ ఎడ్ల రామదాసు, బీసీ సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వర్లు, తడికల చంద్రశేఖర్, సృజన్, ప్రేమ్, కృష్ణంరాజు, వంశీ, సాగర్, నితీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ బలం అంతేనా?

## ఉన్న మాట అంటే ఉలుకెందుకు?

## కొండా సుష్మిత ప్రశ్నించడంలో తప్పేంటి?





## సురేఖపై వేటు వేస్తే.. రేవంత్‌పైనా వేయాల్సిందే

కె.ఆర్ ఉన్నమాట

- సమస్యకు బీజం వేసింది ముఖ్యమంత్రే

విశ్రాంతి దశలో ఉన్నవ్యక్తికి మళ్ళీ ఎమ్మెల్యే టికెటా?

అధిష్టానం అనుమతి లేకుండా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటిస్తారా?
కొండాపైన బహిరంగ విమర్శలు చేయడం క్రమశిక్షణ ఉల్లంఘన కిందకి రాదా?
వచ్చిన ఆరోపణలపై విచారణ చేయకుండా పార్టీ నుంచి గెంటివేయడం ఏ సామాజిక న్యాయం
మెజార్టీ నేతలు,కార్యకర్తల అభిప్రాయమే కొండా సుష్మిత నోటినుంచి
మేం చెప్పలేనిది సుష్మిత చెప్పిందంటూ ఆనందం
మంత్రిని తిట్టడానికి ఎమ్మెల్యేల ప్రెస్ మీట్లా?
ఆరోపణలు చేసినవారందరిని గెంటివేస్తే మిగిలేదెవరు?
కేసీఆర్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా
సహచర మంత్రులపైనే అవివేక రాజకీయమా?
కొండా మంత్రి పదవి ఊడగొడితే కాంగ్రెస్‌కే నష్టం
బీసీ మహిళా మంత్రికి అన్యాయం అంటూ జనంలోకి వెళితే..
రేవంత్ సీఎం అయ్యాక కాంగ్రెస్ జెండా మోసినోళ్ళకు చేసిన న్యాయం ఏంటి?
వేం నరేందర్ రెడ్డి పార్టీకి చేసిన సేవ ఏంటి?ఆయనకు రాజ్యసభ సభ్యత్వం ఎందుకు?
ఆయనకన్నా మేధావులు,నిజాయితీపరులు లేరా?
అనేక తప్పిదాలు..అవే కుర్చీ కాపాడుకునే ఎత్తుగడలు

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపైన మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నాయి.కాంగ్రెస్‌లో సభ్యత్వంలేని ఓ మహిళ చేసిన ఆరోపణలతో ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఉక్కిరిబిక్కిరి అవడం విస్తుగొలుపుతోంది.కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు,ఆరోపణలను రేవంత్ స్థానంలో మరెవరున్నా తేలిగ్గా తీసుకునేవారు కాదు.కానీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొండా సుష్మిత ఆరోపణలపై తీవ్ర ఆందోళన చెందుతున్నారనే ప్రచారం జరుగుతోంది.రేవంత్ సీఎం అయ్యాక ఇంతలా ఆందోళన చెందిన సందర్భం లేదనే చెప్పవచ్చు.కొండా సుష్మిత ఆరోపణలకు కౌంటర్ ఇవ్వాల్సిందిగా సీఎంకు అత్యంత ఆప్తుడు,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు నేరుగా ఫోన్‌చేసినా అనుకున్నంతగా సంఖ్యలో ఎమ్మెల్యేలు స్పందించలేదనే ప్రచారం జరుగుతోంది.శుక్రవారం ఓ 17 మంది ఎమ్మెల్యేలు.. శనివారం మరో 5 నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు కొండా సురేఖ మీద విమర్శలు చేశారు.అంటే రేవంత్ రెడ్డికి ఉన్న ఎమ్మెల్యేల బలం ఓ 20 నుంచి 25 మంది మాత్రమే అనే ప్రచారం జరుగుతోంది.**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపైన మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నాయి.కాంగ్రెస్‌లో సభ్యత్వంలేని ఓ మహిళ చేసిన ఆరోపణలతో ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఉక్కిరిబిక్కిరి అవడం విస్తుగొలుపుతోంది. కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు, ఆరోప ణలను రేవంత్ స్థానంలో మరెవరున్నా తేలిగ్గా తీసుకునేవారు కాదు.కానీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొండా సుష్మిత ఆరోపణలపై తీవ్ర ఆందోళన చెందుతున్నారనే ప్రచారం జరుగుతోంది.రేవంత్ సీఎం అయ్యాక ఇంతలా ఆందోళన చెందిన సందర్భం లేదనే చెప్పవచ్చు.కొండా సుష్మిత ఆరోపణలకు కౌంటర్ ఇవ్వాల్సిందిగా సీఎంకు అత్యంత ఆప్తుడు,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు నేరుగా ఫోన్‌చేసినా అనుకున్నంతగా సంఖ్యలో ఎమ్మెల్యేలు స్పందించలేదనే ప్రచారం జరుగుతోంది.శుక్రవారం ఓ 17 మంది ఎమ్మెల్యేలు..శనివారం మరో 5 నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు కొండా సురేఖ మీద విమర్శలు చేశారు.అంటే రేవంత్ రెడ్డికి ఉన్న ఎమ్మెల్యేల బలం ఓ 20 నుంచి 25 మంది మాత్రమే అనే ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ వివాదంపైన మంత్రులు ఎవరూ ఇంతవరకూ పెదవి విప్పలేదు.వేం నరేందర్ రెడ్డి స్వయంగా ఫోన్‌చేసి కౌంటర్ ఇవ్వాలని చెప్పినా ఆశించిన ఫలితం రాలేకపోవడంతో రేవంత్ బలం ఇంతేనా? అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.వాస్తవానికి ఓ మంత్రి కుమార్తె ఏదో విమర్శలు చేస్తే ఏకంగా పాతిక మంది ఎమ్మెల్యేలు పత్రికా సమావేశాలు నిర్వహించి మంత్రి కొండా సురేఖను విమర్శించడం ఏంటనే ప్రశ్నలు వస్తున్నాయి. కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలపైన క్రమశిక్షణా సంఘానికి ఫిర్యాదు అందింది.దీనిపైన కొండా సురేఖకు నోటీసులు అందాయి..ఆ నోటీసులకు కొండా సురేఖ సమాధానం ఇచ్చారు.ఇక మిగిలింది క్రమశిక్షణ సంఘం నిర్ణయం. మరి క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడక ముందే బీసీ మహిళా మంత్రి మీద విమర్శ లు చేసిన ఈ ఎమ్మెల్యేలు, అందుకు ప్రోత్సహించిన వేం నరేందర్ రెడ్డిది కూడా క్రమశిక్షణా ఉల్లంఘనే అవుతుంది.బహిరంగ వేదికల మీద విమర్శలు చేయకుండా ఏదైనా సమస్య ఉంటే నేరుగా పార్టీ అగ్రనేతలకే చెప్పే అవకాశం ఉన్నా పత్రికా సమావేశాలు నిర్వహించి ఓ బీసీ మహిళా మంత్రి మీద తీవ్రమైన ఆరోపణలు చేయడం, ఆమెను తిట్టించడం ఏ రకమైన రాజకీయమో సీఎం రేవంత్ రెడ్డికే తెలియాలి.అసలు ఓ మంత్రి కుమార్తె చేసిన ఆరోపణలపై ఎందుకంత సీరియస్‌గా తీసుకుంటున్నారో? ఎందుకంత ఉక్కిరిబిక్కిరి అవుతున్నారో అర్థం కావడం లేదు.కొండా సురేఖ కుమార్తె సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం ఆ పార్టీ దృష్టిలో తప్పే కావచ్చు.ఎందుకంటే ఓ మంత్రి కుమార్తే సీఎం మీద అవినీతి ఆరోపణలు చేస్తే దాని ప్రభావం ఖచ్చితంగా జనంలో ఉంటుంది. వచ్చిన ఆరోపణల్లో నిజానిజాల సంగతి తేల్చకుండా కొండా సురేఖని పార్టీ నుంచి భహిష్కరించాలని ఎమ్మెల్యేలు చెప్పడం ఏ సామాజిక న్యాయం కిందకి వస్తుంది? అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉండే కాంగ్రెస్‌లో గతంలో కూడా ముఖ్యమంత్రుల మీద పార్టీ నేతలు బహిరంగంగానే విమర్శలు చేసిన చరిత్రలు చాలానే ఉన్నాయి. అయినా కొండా సుష్మిత చేసిన ఆరోపణల్లో ఎంతోకొంత నిజం లేకపోలేదు కదా? అచ్చ కాంగ్రెస్ నేతలను కాదని పచ్చ కాంగ్రెస్ నేతలకే రేవంత్ అందలం ఎక్కిస్తున్నారనే ఆరోపణలు పార్టీకార్యకర్తలు,నేతల్లో బలంగా ఉన్నమాట నిజమే కదా? పార్టీకోసం ఏం కష్టపడ్డారని వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చారు? ఆయన కన్నా పార్టీలో సమర్థులు,నిజాయితీపరులు,మొదటి నుంచి పార్టీనే నమ్ముకున్న నేతలు లేరా? ఎత్తిన కాంగ్రెస్ జెండాను దించకుండా మోసిన నిజమైన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రతీ నియోజకవర్గంలో ఉన్నారు. అలాంటి వారికి సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత చేసిన న్యాయం ఏంటి? ఎందరో ఆశావాదులు ఎదురు చూస్తున్నా ప్రభుత్వ ఏర్పడి మూడేండ్లు అవుతున్నా ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ చేయలేకపోవడం పలువురు ఆశావహులకు అన్యాయం చేసినట్లే కదా? అదేవిధంగా కార్పొరేషన్ పదవులు,నామినేటెడ్ పదవుల భర్తీ చేయకపోవడం పార్టీనే నమ్ముకున్న వారికి మొండిచేయి చూపించడమే కదా? తను సలహాదారులుగా నియమించుకున్న వారికి ఉన్న అర్హతలు ఏంటి? వారిచ్చే సలహాలను రేవంత్ రెడ్డి ఎన్ని తీసుకున్నారు. అధికారం ఉన్నన్నాళూళ బీఆర్‌ఎస్‌లో పదవులు అనుభవించిన కొంతమందికి రేవంత్ సర్కార్‌లో కీలక పదవులు ఇచ్చి అసలైన కాంగ్రెస్ నేతలకు అన్యాయం చేయడం నిజం కాదా? నిత్యం బీజేపీ నేతలతో ఢిల్లీలో అంటకాగుతూ..మరోపక్క తెలుగుదేశం నేతలతో మంతనాలు చేసుకుంటూ నిజమైన కాంగ్రెస్ నేతలకు అన్యాయం చేస్తుంటే దానిపైన విమర్శలు రాక ఏం వస్తాయి. కొండా సుష్మిత ఇవే ప్రశ్నలను లేవనెత్తారు.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే కొండా సుష్మిత ఆరోపణలకు పార్టీలో అనూహ్య మద్దతు ఉంది. అనేకమంది తాము చెప్పలేనిది కొండా సుష్మిత చెప్పారని అంటున్నారు.నిజంగా కొండా సుష్మిత ధైర్యానికి ఒప్పుకోవాలి. తను చెప్పదల్చుకున్న విషయంపైన ఎలాంటి బెరుకు లేకుండా చెప్పారు.తన వ్యాఖ్యలతో తల్లి కొండా సురేఖ మంత్రి పదవికి ముప్పు ఏర్పడుతుందనే భయం లేకుండా తన విమర్శలకు కట్టుబడి ఉన్నట్లుగా చెప్పడం గమనార్హం. ఈ విషయంలో కొండా సురేఖ కూడా పెద్ద సాహసమే చేసిందనే చెప్పాలి. తన మంత్రిపదవికి ఎసరు వస్తుందనే ఆలోచన లేకుండా కుమార్తె సుష్మిత చేసిన ఆరోపణలు ఆమె వ్యక్తిగతం అని చెప్పి పెద్ద చర్చకే దారితీశారు.అసలు కొండా సురేఖ ధైర్యం వెనక ఎవరున్నారనే చర్చ జోరుగా సాగుతోంది.సీఎం రేవంత్ మీద కొండా సుష్మిత చేసిన ఆరోపణలపైన సమాధానం ఇవ్వకుండా బీసీ వర్గానికి చెందిన సీనియర్ మహిళా మంత్రిని మంత్రివర్గం నుంచి తొలగిస్తే అది సురేఖకు నష్టమే కావచ్చు.. కానీ అంతకన్నా పార్టీకి తీరని డ్యామేజీ కల్గించే ప్రమాదం ఉంది.ఇప్పటికే రాష్ట్రంలో బీసీ వాదం జోరందుకున్నది.ఈ పరిస్థితుల్లో కొండా సురేఖని మంత్రివర్గం నుంచి తప్పించే పక్షంలో ఆమె పార్టీకి రాజీనామా చేసి జనంలోకి వెళ్ళే అవకాశం ఉందనే సంకేతాలు కూడా ఉన్నాయి.కొండా సురేఖ మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తే ఇదే రకమైన ఆరోపణలు నేరుగా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీద, సీనియర్ నేత చిన్నారెడ్డి మీద కూడా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి అనివార్యం అవుతుంది.ఇలా విమర్శలు వచ్చినప్పుడల్లా పార్టీ నేతలని, బలమైన పార్టీ క్యాడర్ ఉన్నవారిని తొలగించుకుంటూపోతే దాని ప్రభావం ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో గెలుపోట ములపైన చూపెడుతుంది.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వివేక్,ఈటల రాజేందర్ కొండా సురేఖ వంటి బలమైన నేతలను కేసీఆర్ వదులుకోవడంతో గడిచిన ఎన్నికల్లో కారు బోల్తాపడిన ముచ్చటను ఎవరూ కాదనలేరు.కేసీఆర్ తోవలోనే నేనూపోతా అంటే రేవంత్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్ళీ గెలిపించడం కాదు కదా..ఇప్పుడున్న సీఎం కుర్చీకే ఎసరు తప్పదనే అభిప్రాయం ఉంది.కొండా సురేఖని పార్టీ నుంచి భహిష్కరించి ఆమె మంత్రి పదవిని ఊడగొడితే రేవంత్ రెడ్డి కుటుంభం మీద వస్తున్న ఆరోపణలు ఆగిపోవు. స్వంత పార్టీ నేతలను పార్టీ నుంచి వెళ్ళగొడితే వెళ్ళగొట్టొచ్చు. సీఎం మెప్పుకోసం ఎదురు దాడి చేసే నేతలు అధిక సంఖ్యలోనే ఉండొచ్చు. అంతమాత్రానా ప్రతిపక్షాల విమర్శలు ఆగిపోవు కదా? వారి విమర్శలకు సమాధానం ఇవ్వాల్సిందే కదా? మరి అలాంటప్పుడు స్వంత పార్టీ నేతలను పార్టీ నుంచి గెంటివేసుకుంటూ చిక్కులు తెచ్చుకోవడం ఎందుకు? అనే అభిప్రాయం సర్వత్రా ఉంది.ఏది ఏమైనప్పటికీ రేవంత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలకి ముకుతాడు వేయకపోతే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చింపిన విస్తరిలా మారబోతోంది.ఇప్పటికే ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా కావాల్సినంత వ్యతిరేకత కొనితెచ్చుకున్న రేవంత్ సర్కార్‌లో ఓ మహిళా మంత్రిని అవమానకరంగా బయటకి వెళ్ళగొట్టారనే అపప్రథ తెచ్చుకోవడం బడుగు బలహీనవర్గాలను పార్టీకి దూరం చేసుకునే చర్యనే అవుతుంది. అసలు అధిష్టానం అనుమతి లేకుండా పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్‌ని అప్పుడే ప్రకటించే హక్కు రేవంత్‌కి ఎక్కడిది? పరకాలలో గడిచిన ఎన్నికల్లో గెలుపొందిన రేవూరి ప్రకాశ్ రెడ్డిది అదృష్టమే.విశ్రాంతి దశలో ఆయన ఎమ్మెల్యే అయ్యారు.పరకాలలో కొండా మురళికి బలం అధికమే.అలాంటి నియోజకవర్గంలో ఇతర పార్టీ నుంచి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డికి టికెట్ ఇవ్వడం మొదటి తప్పే.గడిచిన ఎన్నికల్లో అక్కడ కొండా కుటుంబం నుంచి ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా గెలుపొంది ఉండేవారు.రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఆ నియోజకవర్గంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. అలాంటి పరిస్థితుల్లో ఇరువర్గాలను సమన్వయ పర్చకుండా ఏకంగా ఏకపక్షంగా మళ్ళీ రేవూరి ప్రకాశ్ రెడ్డికే పరకాల ఎమ్మెల్యే సీటు అని ప్రకటించడం రేవంత్ రెడ్డిది తప్పే. ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటన చేయడం వెనక ఉన్న ఉద్దేశ్యం ఏంటి? అనే ప్రశ్న ఉన్నది.రేవంత్ మొదటి నుంచి తన వర్గం అంటూ ఓ ఎమ్మెల్యేల వర్గాన్ని తయారు చేస్తూ వస్తున్నారనే విమర్శలున్నాయి.రేపటి రోజున తనని సీఎం సీటు మీద నుంచి దిగిపొమ్మని పార్టీ ఆదేశిస్తే ఆ ఆదేశాలను ధిక్కరించి తన బలాన్ని చూపెట్టడానికే స్వంత ఎమ్మెల్యేల బలాన్ని పెంచుకుంటున్నారని ఉన్న ప్రచారంలో నిజం లేకపోలేదు. గడిచిన ఎన్నికల సమయంలో కొందరు ఎమ్మెల్యే అభ్యర్థులకు రేవంత్ పార్టీ ఫండ్‌తో పాటు కొంత స్వంతంగా ఆర్థిక చేయూత ఇచ్చారని అంటారు.అలాంటి వారంతా ఇప్పుడు రేవంత్ వెనక ఉండే ప్రయత్నం చేస్తున్నారు.అలాగే తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లో చేరి గడిచిన ఎన్నికల్లో గెలుపొందిన వారిలో అధిక భాగం రేవంత్‌కి మద్దతుగా ఉన్నారు.వీరందరికి తోడుగా ఏదైనా కుర్చీ దిగిపోయే సందర్భంలో బీజేపీ సహకారంతో మరో ఏక్‌నాథ్ షిండే అవతారం ఎత్తొచ్చనే వ్యూహం రేవంత్ రెడ్డిలో ఉందంటారు.ఇందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా..రేవంత్ మూలంగానే కాంగ్రెస్‌లో రెండు వర్గాలు ఏర్పడ్డాయని అంటారు.తన కుర్చీని కాపాడుకోవడానికి వర్గాలు పెంపొంది కాంగ్రెస్ బలహీనపడటానికి కారణమైన రేవంత్ రెడ్డికే ముందుగా షోకాజ్ నోటీసు ఇవ్వాలనే వారు కూడా అధికంగానే ఉన్నారు.ఓ పక్కన బీసీలకు న్యాయం చేస్తాం..రాజ్యాధికారం ఇస్తామంటూ కాంగ్రెస్ అధినాయకత్వం ప్రకటనలు చేస్తుంటే మరోపక్క పదేండ్లు నేనే సీఎం అంటూ రేవంత్ బహిరంగ ప్రకటనలు చేయడం కాంగ్రెస్ అధినాయకత్వ ఆదేశాలు ధిక్కరణ కిందకి రావా? అని బీసీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా ఇప్పుడు పరకాల విషయంలో అనవసరంగా వచ్చే ఎన్నికల కోసం ఇప్పుడే అభ్యర్థిని ప్రకటించి వివాదం తీసుకొచ్చింది మొదటగా సీఎం రేవంతే.మరి వివాదానికి కారణమైన రేవంత్‌కి క్రమశిక్షణా సంఘం నోటీసులు ఇవ్వకుండా తన కుమార్తె ఆరోపణలు చేసిందంటూ మంత్రి కొండా సురేఖకు నోటీసులు ఇచ్చి ఆమెను పార్టీ నుంచి వెళ్ళగొట్టే ఎత్తులు వేయడం ఎంతవరకు న్యాయం? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు సీనియర్ నాయకులు ఎం సత్యనారాయణ వంటివారు పదేపదే విమర్శలు చేసేవారు..వారు చేసిన విమర్శలపైన మా పార్టీకి చెందిన పెద్దాయనే కదా..ఆయన కాకపోతే మరెవరు చేస్తారు విమర్శలు అంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నవ్వుకుంటూ సమాధానం ఇచ్చి సమస్యను ముగించేవారు.అందుకే రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీలో మునుపెన్నడూ లేనంత ఐక్యత,ఉత్సాహం ఉండేది.చిన్నా,పెద్దా అందరి నేతలకు ప్రాధాన్యం ఇస్తూ..అందరినీ కలుపుకుని పోతూ రెండోసారి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయాన్ని అమలు చేయడంలో రేవంత్ విఫలం చెంది నిత్యం శత్రువుల సంఖ్యను పెంచుకుంటూపోతున్నారు.ఇప్పుడు రేవంత్ కాంగ్రెస్ పార్టీలోనే ఒక వర్గానికి నాయకుడిగా మిగిలిపోయే పరిస్థితి తెచ్చుకోవడం ఆయన స్వయంకృతాపరాధమే. అసందర్భంగా అనవసర ప్రసంగాలు చేయడం.. అదుపులేని విమర్శలు చేయడం రేవంత్‌ని ఓ రోల్‌మోడల్ సీఎంగా నిలబెట్టలేకపోయాయని చెప్పవచ్చు.పదేండ్ల బీఆర్‌ఎస్ పాలన అనంతరం రేవంత్ నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో భ్రమలు తొలిగిపోతున్నాయా? ప్రజలు పెట్టుకున్న ఆశలు ఆవిరిగా మారుతున్నాయా? అనే అంశాలను అధ్యయనం చేయకుండా సహచర మంత్రుల్లోనే వ్యతిరేకత తెచ్చుకోవడం రేవంత్ పాలనా వైఫల్యానికి నిదర్శనంగా ఉంది.తన మంత్రివర్గంలోని సహచరులతో సఖ్యతగా ఉండి పాలనపై పట్టు సాధించాల్సిన సందర్భంలో మంత్రులకు తనపైన విశ్వాసం లేకుండా మంత్రులను తను నమ్మకుండా ఉండే పరిస్థితి తీసుకొచ్చిన తప్పిదం రేవంత్‌దే.తన అనుకూల మీడియాకు తన క్యాబినెట్ మంత్రులపైనే వ్యతిరేక కథనాలు రాయించి వారిని సాగనంపడానికి ఎత్తులు వేశారనే అనుమానాలు మంత్రుల్లో ఉన్నాయి.రేవంత్ క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో చాలామంది రేవంత్ నాయకత్వాన్ని పూర్తిగా విశ్వసించడంలేదు.అలాగే మంత్రులపైన సీఎంకు విశ్వాసమే లేదు.ఈ పరిస్థితుల్లో అధికారులు మంత్రుల మాటనే వినడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.ఇలా అధికారులు మంత్రుల మాటలే వినకపోతే ఇక పాలన పరిగెత్తేదెలా? అభివృద్ధి సాగేదెట్లా? మరి ఈ విషయాల మీద దృష్టి నిలపకుండా ఎవరో ఓ మంత్రి కుమార్తె సీఎం మీద ఆరోపణలు చేస్తే యావత్ ఎమ్మెల్యేలంతా స్పందించాలని ప్రయత్నించడం,మంత్రిని పార్టీనుంచి వెళ్ళగొట్టాలని ఎమ్మెల్యేలు పత్రికా సమావేశాలు నిర్వహించడం పార్టీ క్రమశిక్షణా ఉల్లంఘనే. సమస్యకు మొదటి కారణం రేవంత్.. ఏకంగా సీఎం మీదనే మంత్రి కుమార్తెనే అవినీతి ఆరోపణలు చేయడం..మంత్రికి వ్యతిరేకంగా బహిరంగ ప్రకటనలు ఇవ్వడం వంటి అన్ని అంశాలు పార్టీ క్రమశిక్షణా ఉల్లంఘనలే. ఇలాంటి ఉల్లంఘనలు, డ్యామేజీలకు పాల్పడిన వారందరినీ పార్టీ నుంచి వెళ్ళగొట్టకుండా ఒక బీసీ వర్గానికి చెందిన మహిళా మంత్రి కొండా సురేఖ మీద వేటు వేయాలని ఉత్తుత్తి ఘర్జనలు చేయడం చేయడం..ఆ ఘర్జనలను అనుకూల మీడియాలో ఇక కొండాపై వేటు అంటూ రేవంత్ బలం మామూలుగా లేదు...ఆయనే కాంగ్రెస్ సుప్రీం..ఆయనని ఎవరూ విమర్శించొద్దు..విమర్శిస్తే పార్టీ నుంచి గెంటివేసుడే అనే తరహా రాజకీయాలు రేవంత్ ఆడిస్తున్న అవివేక రాజకీయాలే అనే భావన స్వంత పార్టీ నేతలు, కార్యకర్తల్లోనే ఉంది.ఏది ఏమైనప్పటికీ తెలంగాణ కాంగ్రెస్‌లో రగులుకున్న అసమ్మతి చిచ్చు రేవంత్ సీఎం కుర్చీకి ఎసరు తెస్తుందా? లేక టీ కప్పులో తుఫాన్‌లా అబ్బే అదేం లేదు..మేం అంతా ఒకటే అనే విధంగా రాజకీయం ఉంటుందా? అనేది చూడాలి.

........................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

# ప్రజాపాలనలో గ్రామాలకు సమగ్ర అభివృద్ధి

## మంత్రి పొన్నం ప్రభాకర్
## పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామాల్లో విస్తృత పర్యటన



వాస్తవం : హుస్నాబాద్

ప్రజా పాలనను కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితం చేయకుండా ప్రజల వద్దకే తీసుకెళ్లే లక్ష్యంతో పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట మండలంలోని పెద్ద తండా, మోత్కులపల్లి, మంచినీళ్ల బండ, కేశవపూర్, గొల్లపల్లి, మల్లంపల్లి, చౌటపల్లి గ్రామాలలో శనివారం పర్యటించారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పెద్ద తండా నుండి అవ్వకుంట వరకు నిర్మించనున్న రోడ్డుకు రూ. 2.05 శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షలతో పూర్తిచేసిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. నీటి సంరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నియమించుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అదనపు ఆదాయం వస్తున్న కారణంగా ఆ దిశగా దృష్టి సారించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా ప్రతి గ్రామానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మాట ఇచ్చి తప్పని నాయకుడిగా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లకు ఈనెల 31 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మోత్కులపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. గ్రామానికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కట్కూర్ ఎక్స్ రోడ్ నుంచి మోత్కులపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 21 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. మంచినీళ్ల బండ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి చెప్పారు. మంచినీళ్ల బండ నుండి యాటకార్లపల్లి వరకు రూ. 2.05 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. కేశవాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చు అని చెప్పారు. అనంతరం గొల్లపల్లి గ్రామ అభివృద్ధి పై మంత్రి సమీక్షించారు. వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. జల సంరక్షణ మరియు వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో మధుసూదన్, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 29న వెంకటేశ్వర స్వామి శోభాయాత్ర



వాస్తవం : ధర్మారం

ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్ట పైకి ధర్మారం గ్రామ చుట్టుపక్కల మండలాల గ్రామాలలో ఉండే భక్తులు శనివారంరోజు వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు బయలుదేరారు, దర్శనం చేసుకున్న అనంతరం పైన ఉన్నటువంటి కోనేరు ఉండడం అందులో ఎప్పటికీ నీరు ఎండిపోకుండా ఉండడమే నిదర్శనం ధర్మారం గ్రామానికి తూర్పు దిక్కున వెలసిన వెంకటేశ్వర స్వామి గుట్టపైన మరియు గుట్ట కింద ఒక ఆలయాన్ని నిర్మించడం దానికి దాతలు ముందుకు రావాలని వారన్నారు, అదేవిధంగా ధర్మారం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం మాట్లాడుతూ ధర్మారం మండల కేంద్రంలో వెలిసినటువంటి వెంకటేశ్వర స్వామిని అందరం కలిసి ఈ యొక్క గుట్టపైకి దారివేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, కొంతమంది భక్తులు ముందుకు వచ్చి గుట్ట పైకి సిమెంట్ ద్వారా మెట్లు కట్టిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు, భక్తులకు ప్రజలకు ప్రతి శనివారం దర్శనం చేసుకునే విధంగా రోడ్లు సమకూర్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ధర్మారం అన్ని పార్టీల నాయకులు అన్ని కులాల మతాలకతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, వన్నెల బాల్ రెడ్డి, నాడ మల్లేశం, ధ్యాగటి శంకరయ్య, పాలకుర్తి రాజేశం గౌడ్, వార్డు సభ్యులు బొమ్మగాని సతీష్ కుమార్ గౌడ్, గాజుల రాజు గౌడ్, దేవి కిషోర్ మాల, కాంపెల్లి రాజేశం, తిరుపతి నాయక్, ఓరెం చిరంజీవి, దేవి అఖిల్, దాడి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట్ మండలాల అధికారులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్రిన్ సిద్ధికి ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు రోడ్ భద్రత అవగాహన కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల హుస్నాబాద, అక్కన్నపేట్, కోహెడ మండలాల ఎం ఇ ఓ లకు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిద్దిపేట జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్రిన్ సిద్ధికి మాట్లాడుతూ... మైనర్ డ్రైవింగ్ వలన కలిగే అనర్థాలను తెలియజేసి ప్రమాదల నుంచి విద్యార్థులకు అవగాహన పాఠశాల స్థాయిలో కల్పించాలని తెలియజేశారు. స్టేట్ రోడ్ భద్రత కమిటీ మెంబర్ ఎస్ఐ ధనరాజ్ మాట్లాడుతూ... మైనర్ డ్రైవింగ్ వలన అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, భారత దేశంలో మన రాష్ట్రం 7 వ స్థానంలో ఉందని తల్లితండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తెలియజేశారు. జిల్లా రవాణా శాఖ అధికారి యోగేశ్వర్ సింగ్ జాదవ్ మాట్లాడుతూ... మైనర్ డ్రైవింగ్ వలన కేసు నమోదు అయితే వారికి 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాదని తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా పాఠశాల విద్యార్థులను ప్రమాదాల నుండి కాపాడుకోవాలని ఎం ఇ ఓ బండారి మనీలా రవాణాశాఖ వారిని ప్రశంసించారు. పాఠశాలల సముదాయాల ముందు రోడ్ భద్రత బోర్డులు , జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె వాసుదేవ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్రిన్ సిద్ధికి , జిల్లా రవాణా శాఖ అధికారి యోగేశ్వర్ సింగ్ జాదవ్, ఎం ఇ ఓ బండారి మనీలా, కె వాసుదేవ రెడ్డి హెచ్ ఎం, ఏ ఎంవి ఐ శృతి, ఏ ఎంవి ఐ వైష్ణవి, ఏ ఎంవి ఐ మధుసుధన్ రెడ్డి, ఏ ఎంవి ఐ శ్రీకాంత్ రెడ్డి గారు , ట్రస్మ సిద్దిపేట జిల్లా ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి మూడు మండలాల ప్రధానోపాధ్యాయులు మరియు పిడి ఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమన్వయంతో భూముల రీసర్వే పూర్తి చేయాలి

## భూ భారతి, సాదాబైనామా, ఎస్ఐఆర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. భూముల రీ సర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....ఇప్పటికే సర్వే చేసిన గ్రామాల రికార్డులు సంబంధిత తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఆయా భూముల సర్వే నంబర్ల వివరాలు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా భూముల సమాచారం చేరవేయాలని తెలిపారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో నిత్యం పరిశీలించాలని సూచించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే చేసేప్పుడు అటవీ శాఖ అధికారులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. సర్వే పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల గుర్తింపు, పరిరక్షణ పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ తమ పరిధిలోని కార్యాలయ సిబ్బంది, సర్వే అధికారులతో భూముల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. కుల, ఆదాయ, ఇతర ధృవీకరణ పత్రాలు నిర్ణీత సమయంలో జారీ చేయాలని సూచించారు.ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద జిల్లాలో నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. షెడ్యూల్ రూపొందించి.. ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# చిల్కూర్ గురుకులాన్ని సందర్శించిన చైర్మన్ నక్క మాణిక్యం





## విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

వాస్తవం : చేవెళ్ల

చిలుకూరు గురుకుల పాఠశాల మరియు కాలేజీ జూజులో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నక్క మాణిక్యం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించిన నక్క మాణిక్యం, కొన్ని చోట్ల మరమ్మతులు అవసరమని గుర్తించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు పేరెంట్స్ కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శౌరీ రాజుతో పాటు ఉపాధ్యాయులు, శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల విద్య, సంక్షేమం, సౌకర్యాల మెరుగుదలకు పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ శౌరీ రాజు తెలిపారు.

# మన ఊరు మన అంగన్‌వాడీ కళాజాత కార్యక్రమం ప్రారంభం



వాస్తవం : మద్దూరు

మద్దూరు మండల పరిధిలోని లద్నూరు గ్రామ పంచాయతీ వద్ద అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రిలాయన్స్ ఫౌండేషన్ అధ్యర్యంలో చేపట్టిన మన ఊరు--మన అంగన్‌వాడీ కళాజాత కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళా బృందం సభ్యులు పాటలు, నృత్యాలు, కళారూపాల ద్వారా అంగన్‌వాడీ సేవల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రీ-స్కూల్ విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సంక్షేమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కళాబృందం సూచించింది. అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,అంగన్‌వాడీ సిబ్బంది,కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి



వాస్తవం : రాజేంద్రనగర్

భక్తుల సౌకర్యార్థం రోడ్డు దాటడానికి వీలుగా సన్ సిటీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని ఆలయ చైర్మన్ మధు, నిర్వాహకులు ట్రాఫిక్ పోలీస్ అధికారులను, మున్సిపల్ శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజాపూర్ హైవే సన్ సిటీ మార్గంలో రోడ్డుకు మధ్యలో డివైడర్ నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయానికి రావడానికి భక్తులు, వాహనదారులు కిలోమీటర్ మేర వెళ్లి యూటర్న్ తీసుకొని రావాల్సి వస్తుందని తెలిపారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కాబట్టి భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద డివైడర్న సడలించి జీబ్రా క్రాసింగ్, సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

## కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే




వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి పై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ అన్నారు.శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చేలా వ్యక్తిగత విమర్శలు చేయడం ఏమాత్రం సరికాదు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొండ సుస్మిత నోటికొచ్చినట్లు మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని, ఇలాంటి వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ సమర్థించడం లేదా తన కుమార్తెను వెనుకేసుకురావడం సరైన పద్ధతి కాదని అన్నారు..సామాన్య కార్యకర్తగా, ఒక బీసీ బిడ్డగా తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి ప్రజల మధ్య నిలబెట్టిందని, పార్టీ తనకు ఇచ్చిన అవకాశాన్ని ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని, ఎవరైనా ఎంతటి వారైనా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అక్షర యోధుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి



వాస్తవం : వేములవాడ

అక్షరాన్ని అగ్ని కణంలా మార్చి హైదరాబాద్ సంస్థానంలోని దొరల, దేశ్ ముఖ్ ల, రజాకారుల ఆగడాలను, నిజాం నిరంకుశ పాలనను సవాల్ చేస్తూ నిప్పు కణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణుకుపుట్టించిన ధీరుడు షోయబుల్లాఖాన్ 78 వ వర్ధంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ .... నిరంకుశత్వం ప్రజలపై కత్తులు దూస్తే అక్షరం ఆయుధమవుతుందని, కత్తుల కోలాటంపై కలం కన్నెర్ర చేస్తుందని, ఆ కలానికి సైద్ధాంతిక పటుత్వం తోడైతే పెత్తనాన్ని ధిక్కరించే స్వేచ్ఛాగీత మవుతుందని, పీడనను ఎదిరించే పిడికిళ్ళకు ఊపిరి పోస్తుందని, ఒక్క సిరా చుక్క రూపం దాల్చి లక్ష మెదళ్లలో కదలిక తెస్తుందని, నిప్పులు కక్కే అక్షరాలు రాసిన ఆ కలం షోయబుల్లాఖాన్ దని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంజయ్య నగర్‌లో కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్థుల భవనం



### ఇద్దరు వ్యక్తులు దుర్మరణం.. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్

వాస్తవం : శేరిలింగంపల్లి

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్థుల భవనం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి అవసరమైన సహాయ చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు."నిర్మాణ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు"ప్రమాదానికి కారణమైన భవన నిర్మాణ యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి, తప్పిదం నిర్ధారణ అయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హమీద్ పటేల్ కోరారు. నిర్మాణ అనుమతులు, భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్థులు నిర్మిస్తున్న భవనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్మాణంలో ఉన్న భవనాలను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని హమీద్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

## విషాదంలోనూ నేత్రదానం మౌనికకు ఘన నివాళి

వాస్తవం : గోదావరిఖని

సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలోని ఐఈడీ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సంటి మౌనిక ఈ నెల 12న అకాల మరణం చెందారు. ఆమెను కోల్పోయిన విషాదంలోనూ కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటారు. మౌనిక నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. ఈ సందర్భంగా నేత్రదాత మౌనిక సంస్మరణ సభను శనివారం ఇందిరానగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఐఈడీ సీనియర్ ఇంజినీర్ రాజన్న, సదాశయ ఫౌండేషన్ 8వ కాలనీ అధ్యక్షులు వెల్దీ అనంతరాములు మౌనిక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మౌనిక మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌనిక కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ 8వ కాలనీ అధ్యక్షులు వెల్ది అనంతరాములు మాట్లాడుతూ.. మౌనిక భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె రెండు కళ్లు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. మరణానంతరం నేత్ర, అవయవాలను దానం చేసి అవయవాలు అందక ప్రాణాపాయంలో ఉన్న వారికి పునర్జన్మ ప్రసాదించాలని కోరారు. విషాద సమయంలోనూ మౌనిక నేత్రాలను దానం చేసేందుకు భర్త సురేష్, అత్తమామలు రాజమల్లు, పోచమ్మ, తల్లిదండ్రులు రామయ్య, భాగ్యలక్ష్మి ముందుకు రావడం అభినందనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేత్ర, అవయవదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులతో పాటు జీఎం కార్యాలయ ఉద్యోగులు సుదర్శన్, శేషు, మాలతి, రుక్మిణి, ఇంద్రజ, విమల తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ పై పటాన్చెరు పోలీసుల అవగాహన కార్యక్రమం

జనోదయ : పటాన్చెరు

ప్రజల్లో సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు పటాన్‌చెరు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పటాన్‌చెరు మైత్రి గ్రౌండ్‌లో సాయంత్రం వాకర్స్‌కు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.తెలియని లేదా అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి , ఏటీఎం/డెబిట్ కార్డు పిన్ , పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు మరియు ఇతర రహస్య సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ మరియు ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించే ముందు వాటి నిజస్వ రూపాన్ని నిర్ధారించు కోవాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని, సైబర్ మోసా నికి గురైన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ అధికారులకు సమా చారం అందించాలని పటాన్చెరు సీఐ ఎం.రవీందర్ ప్రజలకు సూచిం చారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, సురక్షితమైన డిజిటల్ వినియో గంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

